ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 6-09-2025




# బై..బై బొజ్జగణపయ్య

- శోభాయమానంగా శోభ యాత్రలు
- చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద అపశృతి
- అధికార యంత్రాంగం బెస్ట్

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 05, (ప్రజా జ్యోతి): చారిత్రాత్మక ఓరుగల్లు మహా నగరంలో అంగరంగ వైభవంగా శ్రీ గణనాధుల నిమజ్జనోత్సవాలు కొనసాగుతున్నాయి.నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించిన బొజ్జగణపయ్యలకు ఉత్సవ సమితిలు ఘనంగా వీడ్కోలు పలుకుతున్నారు.ఇక నగరంలో విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వర ప్రతిమలతో శోభాయమానంగా శోభ యాత్రలు కొనసాగుతున్నాయి. వరంగల్, హన్మకొండ, కాజీపేట నగరాల్లో కోలాహలంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు జోరుగా హుషారుగా కొనసాగుతున్నాయి. గణేశుడి శోభాయాత్రలతో ఓరుగల్లు మహానగరం ఆధ్యాత్మిక శోభతో కనువిందు చేస్తోంది. డప్పు చప్పులు, కోలాటలు, నృత్యాలతో ఓరుగల్లు హోరెత్తుతోంది. సాంప్రదాయ పద్ధతుల్లో గణనాధుల ప్రజలు మంగళ హారతులతో స్వాగతాలు పలికారు. నగరం మొత్తం బొజ్జ గణపయ్య ప్రతిమలను బై బై చెప్పేందుకు ప్రజలంతా దారంతా క్యూ కట్టి తమ భక్తిని చాటుకొన్నారు. ప్రశాంతంగా సజావుగా వినాయక నిమజ్జనం కార్యక్రమాలు కొనసాగేందుకు చేపట్టిన ముందస్తు చర్యలు సత్ఫాలితాలిచ్చాయి. శోభయాత్రల ముందు నృత్యాలు, చిందులేస్తూ సందడిగా విఘ్న నాయకుడిని సాగనంపుతున్నారు. పోలీసులు ఏర్పాటు చేసిన భారీ పోలీస్ బందోబస్తుతో సాఫీగా నిమజ్జనం కొనసాగుతోంది. వాతావరణం సైతం చల్లబడి ఉండటంతో నిమజ్జనోత్సాహం ఆనందోత్సవాలతో కొనసాగుతోంది.గ్రేటర్ వరంగల్ పరిధిలో 22 చెరువుల్లో నిమజ్జనం కొనసాగుతోంది.22 చెరువుల వద్ద 32 క్రేన్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా బొజ్జగణపయ్యలను గంగమ్మ ఒడికి చేరుస్తున్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ,మత్స్య శాఖ, రెవెన్యూ,ఇరిగేషన్,పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో సక్సెస్ ఫుల్ గా వినాయక నిమజ్జనంను కొనసాగే విధంగా చూస్తున్నారు.22 చెరువులలో నిమజ్జనం కానున్న పది వేలకు పైగా పెద్ద,చిన్న విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరుకొంటున్నాయి.4 డిసిపిలు, ఇద్దరు అడిషనల్ డిసిపిలు, 15 మంది ఎసిపిలు,53 మంది సిఐలు,70 మంది ఎసైలు, 2100 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

మిగతా 9లో...







## వాహనదారుల ఇబ్బందులకు పరిష్కారం నర్మెట రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు



**తరిగొప్పుల,సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి:**
నర్మెట మండల కేంద్రంలో జనగామ%-%హుస్నాబాద్ ప్రధాన రహదారి గత వారం కురిసిన భారీ వర్షాలతో దెబ్బతింది. చెరువు మత్తడి కింద భాగంలో పొలాల నుండి వచ్చిన వర్షపు నీరు రోడ్డు మీదికి చేరడంతో పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం నర్మెట్ ఎస్.ఐ. ఎన్.నాగేష్, జనగామ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుకు తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ "రోడ్డు గుంతలు ప్రమాదాలకు దారి తీస్తాయి. వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి. ప్రజల ప్రాణ భద్రత కోసం తాత్కాలికంగా రోడ్డు మరమ్మతులు చేపట్టాం. శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని కోరుతాం" అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ల చంద్రమౌళి, వలబోజు శ్రీనివాస్, ప్రజ్ఞాపురం శ్రీధర్, పాతూరి మల్లారెడ్డి, తీగుల భూపతిరెడ్డి, నిమ్మ హనుమారెడ్డి, శివరాత్రి మహేష్, కన్నెబోయిన శ్రీనివాస్, కొట్టె బిక్షపతి, పాతూరి తిరుపతిరెడ్డి, గడ్డం మహేష్, ఆమెడుపు ఆంజనేయులు, నున్సావత్ రామకృష్ణ, మల్లాడి రమణ రెడ్డి, రామిని నర్సింహారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుజ్జ రవీందర్రావు

**పర్వతగిరి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలం రోలకల్ గ్రామానికి చెందిన గుజ్జ రవీందర్రావు గత కొన్ని సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నాడు. శుక్రవారం రోజు వరంగల్ ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక హత్య కేసులో 18 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి, నేరస్థుడికి ఎనిమిది సంవత్సరాల జైలు శిక్ష పడేలా చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుజ్జ రవీందర్రావు వరంగల్ పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందించారు. గుజ్జ రవీందర్రావు తమ అద్భుతమైన వాదనలతో, నేరస్తుడికి శిక్ష పడేలా చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ కేసులో ఆయన చేసిన కృషికి గాను, వరంగల్ పోలీస్ కమీషనర్ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం రవీందర్రావుకి మాత్రమే కాకుండా, ఆయన స్వగ్రామానికి కూడా గర్వకారణం. ఒక సాధారణ గ్రామం నుంచి వచ్చి, న్యాయవ్యవస్థలో ఇంతటి పేరు ప్రఖ్యాతులు సాధించడం నిజంగా గొప్ప విషయం. ఆయన చేసిన కృషి, నిబద్ధత అందరికీ ఆదర్శం. ఈ కేసులో ఆయన సాధించిన విజయం,న్యాయానికి ఆయన ఎంతగా కట్టుబడి ఉన్నారో తెలుపుతుంది. ఈ విజయం ఆయన గ్రామానికి ఎంతో వన్నె తెచ్చింది. రోళ్ళకల్, నారాయణపురం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## గూగులోతు పిక్లీ కుటుంబ సభ్యులను పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్

**రాయపర్తి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి:**
పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలం, సూర్యతండాగ్రామంలోమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ చక్రు



నాయక్ సతీమణి గుగులోతు పికిలి ఆనారోగ్యంతో మరణించగా,వారి పార్థివ దేహానికి నివాళు లర్పించి,అంతిమయాత్రలో పాల్గొన్నతొర్రూరు బ్లాక్ అధ్యక్షు జాటోత్ హామ్యా నాయక్.ఈకార్యక్రమంలోస్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసరాలపై జీఎస్టీ తగ్గింపు: ప్రధాని మోడీకి పాలాభిషేకం చేసిన బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు

**వర్ధన్నపేట. సెప్టెంబర్ 05(ప్రజా జ్యోతి):**
వరంగల్ జిల్లా, వర్ధన్నపేటలో నిత్యావసర వస్తువులపై జీఎస్టీని 18% నుండి 5%కి తగ్గించడంతోపాటు, మరికొన్ని వస్తువులకు పూర్తిగా మినహాయింపు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.ఈ సందర్భంగా, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అయిన కొండేటి శ్రీధర్ వర్ధన్నపేటలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నిత్యావసరాలపై జీఎస్టీని తగ్గించడం వల్ల పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొండేటి శ్రీధర్ తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, రాయపురం కుమారస్వామి, పెద్దురి రాజు, బొంపెల్లి




దేవేందర్ రావు, సింధం శ్రీనివాస్, తేజ్య నాయకులు, నాంపెల్లి యాకయ్య, మల్లెపాక అనిల్, ఐత రవికుమార్, అంగోత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కుటుంబంలో అక్రమ ఆస్తుల పంచాయతీ

### గత ప్రభుత్వం దేవాదులను పట్టించుకోలేదు

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**లింగాల గణపురం సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):-**
లింగాల ఘనపూర్, దేవరుప్పుల, గుండాల మండలాలకు ఒక్క పంటకు కాదు రెండు పంటలకు సాగు నీరు అందిస్తాం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ప్రభుత్వం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, పాలకుర్తి యశస్విని రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ తో కలిసి లింగాల ఘనపూర్ మండలం నవాబ్ పేట రిజర్వాయర్ నుండి నీటి విడుదల చేశారు రిజర్వాయర్ గేట్ వాల్ ఓపెన్ చేసి నీటిని విడుదల చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబంలో కల్లోలనికి కాళేశ్వరం ద్వారా సంపాదించిన వేల కోట్లు, ధరణి ద్వారా సంపాదించిన వందల ఎకరాల అక్రమ ఆస్తుల పంపకాల పంచాయతీనే కారణమని అన్నారు. గత ప్రభుత్వం దేవాదులను పట్టించుకోలేదని, ఎంత సేపు కాళేశ్వరం మీద వేల కోట్లు కూడబెట్టుకోవాలనే చూసారు తప్పితే ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలనీ ఆలోచించలేదని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ వనరులను దోచుకున్నారని, అలా అక్రమంగా దోచుకున్న సొమ్ము వల్లే ఈనాడు కల్వకుంట్ల కుటుంబంలో ఇలాంటి పరిస్థితి నెలకొందని అన్నారులింగాల ఘనపూర్ మండలంలో మొట్ట మొదటి సారి కాలువలలో నీళ్లు పారడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు ఉన్న ప్రధాన కాలువ చెట్లతో, పూడికతో నిండి ఉండేదని అందువల్ల నవాబ్ పేట వరకు నీరు వచ్చేది కాదని తెలిపారు. ఘనపూర్ నవాబ్ పేట ప్రధాన కాలువను మరమ్మత్తు చేసి సిసి లైనింగ్ వేసేందుకు 148కోట్లు మంజూరు తీసుకువచ్చి పనులు చేయించడం ద్వారానే నేడు నవాబ్ పేట నిండు కుండలా మారిందని తెలిపారు. 3నియోజకవర్గాలలోని లింగాల ఘనపూర్, దేవరుప్పుల, గుండాల మండలాలలో 43వేల ఎకరాలకు ఈ నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారానే సాగు అందుతుందని తెలిపారు. ఈ మూడు మండలాల రైతులకు ఒక్క పంటకు కాదు రెండు పంటలకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అందుకు ప్రణాళిక ప్రకారం నీటి విడుదల చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదల ఉంటుందని, ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో వచ్చే



నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏతైన ప్రాంతానికి సాగు నీరు అందించేందుకు 2003లో నీటి పారుదల శాఖ మంత్రి గా దేవాదుల మొదటి దశ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఆనాడు దేవాదుల ను దేవతలకే సాధ్యం కాదని విమర్శించారని తెలిపారు. ఈనాడు దేవాదుల లేకపోతే జనగామ ప్రాంతం ఎడారిగా మారేదని వివరించారు. 2నుండి 3వేల కోట్లు ఖర్చు చేస్తే దేవాదుల ద్వారా 6లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉందని అన్నారు. గత ప్రభుత్వం దేవాదులను నిర్లక్ష్యం చేసిందని కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఈ పాలసీకి దేవాదుల సరిగ్గా సరిపోయిందని తెలిపారు. అందులో భాగంగానే దేవాదుల పెండింగ్ పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. తాజాగా దేవాదుల 3వ దశ ప్యాకేజీ 6 సవరించిన అంచనాలతో పాటు 1015కోట్ల నిధుల విడుదలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఈ పనులను కూడా ఏడాదిలో పూర్తి చేసి 4నియోజకవర్గాల్లోని 68వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, దేవాదుల చీఫ్ ఇంజనీర్ సుధీర్, ఈఈ, ఆర్డీవో, తహసీల్దార్, ఎంపిడివో, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్, మండల మాజీ జడ్పీటిసి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# "మహిస్మతి యూత్ అసోసియేషన్"..ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలం రికార్డు

**- రూ.50516/-తో దక్కించుకున్న భూక్యా బద్రి-స్వామి నాయక్**

**-శాలువాతో సన్మానించి అబినంధించిన యూత్ సభ్యులు**

**సంగెం,సెప్టెంబర్05(ప్రజాజ్యోతి):** మండలంలోని సపావట్ తండాలో మహిస్మతి యూత్ అసోసియేషన్ అధ్యర్యంలో నిర్వహించిన వినాయకుని వేలం పాట మరో రికార్డు సాధించింది.అక్షరాల యాబై వెయ్యిల ఐదు వందల పదహారు(50516)రూపాయలతో భూక్యా బద్రి-స్వామినాయకేలం పాటలో లడ్డును దక్కించుకున్నారు.అనంతరం యూత్ సభ్యులు వారికి సన్మానం చేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు సపావట్ మహేందర్ నాయక్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఎంఈఓ గా వెంకటేశ్వర్లు కు అవార్డు

**వాజేడు, సెప్టెంబర్ 05, (ప్రజాజ్యోతి):** భారత మాజీ రాష్ట్రపతి, పండితుడు, విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రకటిస్తుంది. ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోస్తవంలో ములుగు జిల్లాలోని వాజేడు మండల విద్యాధికారి(ఎంఈఓ) తేజావత్ వెంకటేశ్వర్లు ను ఉత్తమ మండల విద్యాధికారిగా ఎంపిక చేసి శుక్రవారం శాలువా కప్పి సన్మానించి కలెక్టర్ దివాకర చేతుల మీదుగా అవార్డును అందజేశారు. అలాగే వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు నూనవత్ శ్రీకాంత్ ను ఉత్తమ జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా ఎంపిక చేసి అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ విద్య వ్యవస్థకు చేసిన నిరంతరమైన కృషి ఫలితంగానే ఉత్తమ వాజేడు మండల విద్యాధికారిగా, ములుగు జిల్లా సాంఘిక శాస్త్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేయడం జరిగిందని, ఉపాధ్యాయ వృత్తి పరమ పవిత్రమైనదని, ఏ స్వార్ధం లేకుండా ఏమీ ఆశించకుండా తనను మించిన వారు తన శిష్యులు కావాలని మనసారా దీవించే విశాల హృదయం గురువులదని, ప్రతి శిష్యుడు గురువు బోధనలతో జ్ఞానాన్ని సంపాదించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, గురువును స్మరించుకోవడం, సన్మానించడం మన ధర్మం అని అన్నారు.



# పెనుగోలు కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారం

**- ఎమ్మెల్యే తెల్లం చొరవతో 4 లక్షల నిధులు మంజూరు**

**- కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్**



**వాజేడు, సెప్టెంబర్ 05, (ప్రజాజ్యోతి):** మండలంలోని పెనుగోలు కాలనీ గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారానికై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు నాలుగు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడంతో వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ట్రాక్టర్ డ్రిల్లర్ తో గోతులు తీయించి విద్యుత్ స్తంభాలను వేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెనుగోలు కాలనీలో గత 15 సంవత్సరాలుగా విద్యుత్ సమస్యతో బాధపడుతున్న గిరిజనుల సమస్యను స్థానిక భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించి ఆ గ్రామంలో 25 విద్యుత్ స్తంభాలను, వైర్లను అమర్చడానికి సుమారు 4 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, సొసైటీ ఉపాధ్యక్షుడు వత్సవాయి జగన్నాథరాజు, కాంగ్రెస్ పార్టీ వాజేడు మండల మాజీ అధ్యక్షుడు సీతారామరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుముల సంజీవ, యలం రామకృష్ణ, విద్యుత్ శాఖ ఏఈ హర్షద్ అహ్మద్, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**తరిగొప్పుల సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):**భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి శుక్రవారం పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ జీఎస్టీ సంస్కరణల వలన ప్రతీ రోజు ఉపయోగించే నిత్య అవసరాలపై భారీగా జీఎస్టీ తగ్గింపు వలన పేద మధ్యతరగతి కుటుంబాల కు ఆర్థిక భారం తగ్గుతుంది అన్నారు. అదేవిధంగా రైతులకు మరియు వ్యవసాయ రంగానికి తోడు ముఖ్యంగా ట్రాక్టర్లు, ,డ్రిప్ ఇరిగేషన్, వ్యవసాయ యంత్రాలపై పన్ను 18% నుండి 5% కి తగ్గింపు ఎంతో ఉపయుక్తకరం అన్నారు, హెల్త్‌కేర్ మరింత అందుబాటులో ఉంటుందన్నారు. సాధారణ కుటుంబం నుండి రైతు వరకు %-% అందరికీ ఉపశమనం కలిగించే మహత్తర సంస్కరణ అన్నారు. ప్రజల జీవన ప్రమాణం మెరుగుపరచడమే లక్ష్యం గా బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఎడెల్లి రామ నర్సింహారెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శిలు పబ్బోజు రాం బ్రహ్మచారి, కొన్నే రాజు, యువ మోర్చా మండల అధ్యక్షులు చిలువేరు వెంకటేష్ గౌడ్ ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు కావటి రాజు , కలకుంట్ల రాజేందర్ ,బూత్ అధ్యక్షులు మూడవత్ రవి నాయక్, సాంబరాజు ,అంకం నాగభూషణం గోగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా "చోల్లేటి మాదవరెడ్డి"..జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు**

**సంగెం,సెప్టెంబర్05(ప్రజాజ్యోతి):**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోల్లేటి మాదవరెడ్డి జన్మదిన వేడుకలను మండల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి నిరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్ లో మరెన్నో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ మెట్టుపల్లి రమేష్,మడత కేశవులు,ఏఎంసి డైరెక్టర్లు నర్సింహాస్వామి,నాగరాజు,జిల్లా నాయకుడు కందగట్ల నరహరి,మైనార్టీ సెల్ అధ్యక్షులు పాషా,బిసి సెల్ అధ్యక్షులు రవి యాదవ్,సమన్వ కమిటీ సభ్యులు కాగితాల జగన్నాధాచారి,ఇండ్ల రవికుమార్,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఆగపాటి రాజు,నాయకులు చెవ్వ బాలకృష్ణ,సాంబయ్య,ప్రతాప్ రెడ్డి,రాజు కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**వెంకటాపురం,సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):**దేశ ప్రజల శ్రేయస్సు కోసం అనేక నిత్యవసర వస్తువులపై కేంద్ర ప్రభుత్వం జిఎస్టి శాతాన్ని తగ్గించిన సందర్భంగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు రామెల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్,మండల ప్రధాన కార్యదర్శి సాధనపల్లి విజయకుమార్,ఉపాధ్యక్షులు తోట సతీష్,ట్రెజరర్ చిట్టెం ఈశ్వరరావు,కార్యదర్శి నోముల శ్రీ కిషన్,సెక్రటరీ కోగిల శీను,మహిళా మోర్చా నాయకురాలు అంకాల దుర్గ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సరస్సు వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**-నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలి -భూపాలపల్లి డి.ఎస్.పి అవిరినేని సంపత్ రావు**

**-గణప సముద్రం సరస్సు వద్ద ఏర్పాట్ల పరిశీలన**





**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్05:** సరస్సు వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని గణపతుల నిమజ్జోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం గణప సముద్రం సరస్సు వద్ద నిమజ్జనోత్సవ ఏర్పాట్లను గణపురం సిఐ కరుణాకర్ రావు తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనోత్సవం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సింగరేణి రెస్క్యూ టీం బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని జెన్ కో సౌజన్యంతో క్రేన్ సరస్సు వద్ద అందుబాటులో ఉంచామన్నారు. భక్తులు సంయమనం పాటించి విగ్రహాల నిమజ్జనం చేసుకోవాలని డిఎస్పి సూచించారు. అనంతరం భక్తులతో కలిసి గణపతి విగ్రహాలను నిమజ్జనం చేశారు. డీఎస్పీ వెంట ఎస్ఐ రేఖ అశోక్, రెండవ ఎస్ఐ అమూల్య తదితరులు ఉన్నారు.

# జిఎస్టి భారాన్ని తగ్గించిన నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**-బిజెపి రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్**



**పాలకుర్తి సెప్టెంబర్ 05/ ప్రజా జ్యోతి:** /పేద మధ్యతరగతి ప్రజలు వాడే వస్తువులపై జిఎస్టి భారాన్ని తగ్గించిన బిజెపి ప్రభుత్వ నరేంద్ర మోడీ చిత్రపటానికి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో మండల అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ పేద విద్యార్థులు వాడే పెన్సిల్లు, పెన్నులు, పుస్తకాలు , పీఎం ఆవాస్ యోజన పథకం,పేదలు నిర్మించుకుంటున్న ఇండ్లకు వాడుతున్న సిమెంటు, స్టీలు, నిత్యవసరాల పై జీఎస్టి భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పార్లమెంటు లో ఏకగ్రీవంగా తీర్మానిస్తూ చేసేందుకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి ప్రజలు రుణపడి ఉంటారని, పేద మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలుసుని వారు అనుభవించి కష్టాలు తీర్చేందుకు మోదీ కి రుణపడి ఉంటారని అన్నారు నరేంద్ర మోడీ కి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, నాయకులు సూడిద యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రుల సందర్భంగా పిట్టకాలబొడ్ లో మహా అన్న ప్రసాద వితరణ



**నెక్కొండ సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):** మండలంలోని పిట్టకాలబొడ్ మత్తడితండాలో గణపతి నవరాత్రుల సందర్భంగా తండా వాసులు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. మహేందర్ హాజరయ్యారు. ఆయన అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా తండా వాసులు మహేందర్ ను శాలువతో సత్కరించారు. ప్రజలకు భక్తిభావం, ఐక్యతను చాటిచెప్పే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని ఆయన అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్, చిన్న రెడ్లవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ వీరన్న, రావుల రాజు, దూదిమెట్ల రాజమౌళి, రాజశేఖర్, బానోతు భీమన్న, బానోతు ఆలు, రమేష్, నెహ్రూ, బానోత్ జగన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, అందరి సహకారంతో విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు.

# భావితరాల నిర్మాతలు ఉపాధ్యాయులు

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**






**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**ములుగు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మాజీ దివంగత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిసందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్నిపురస్కరించుకొని గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ దివాకర ముఖ్య అతిథిగా,ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంపత్ రావు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావితరాల నిర్మాతలు. వారి చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు,సమాజ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.మంచి సమాజ నిర్మాణానికిఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతమైన ములుగు జిల్లాలో అధిక సంఖ్యలో గిరిజన విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ సేవలందిస్తున్న ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని,విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.అనంతరం ములుగు జిల్లాలో ఎంపికైన 33 మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి ఈ.సూర్య నారాయణ,సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి,గుళ్లపెల్లి సాంబయ్య,మండల విద్యా శాఖ అధికారులు,అవార్డు గ్రహీతలు,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,జిల్లా ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు. ల

# ఉత్తమ అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయులు

**- కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు**



**వెంకటాపురం సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులను భావిభారత పావురులుగా తీర్చిదిద్దే బాధ్యతతో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులు,మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల(జడ్పీహెచ్ఎస్)లోబోదెబోధబోయిన జయరాం,పాత్ర పురం ఎంపీపీఎస్ పాఠశాలలో రామారావు,కస్తూరిబాయి పాఠశాలలో ప్రమీల జిల్లాస్థాయిఉత్తమఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు.విద్యారంగంలో చేసిన విశేష సేవలు,కొత్త బోధనా విధానం,విద్యార్థుల్లో శ్రద్ధ,క్రమశిక్షణ పెంపొందించడంలో వాళ్ల కృషి ప్రశంసనీయమని ఎంపిక కమిటీ అభిప్రాయపడింది.ఈ మేరకు శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఉత్తమ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ..ఈ అవార్డులు మాకు ప్రోత్సాహం కలిగించాయని,విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం ఇంకా కష్టపడి పని చేస్తామని అన్నారు.

# గణపురం మండలం లో మున్నూరు కాపు సంఘం సభ్యత్వాలు నమోదు

### ప్రారంభం చేసిన జంగిలి శ్రీనివాసరావు

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్05:** గణపురం తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ పిలుపుమేరకు మున్నూరుకాపు రాష్ట్ర కార్యదర్శి జంగిలి శ్రీనివాసరావు పటేల్ గణపురం మండల కేంద్రం లో బోట్ల శ్రీనివాస్ పటేల్ అధ్యక్షతన రామాలయం లో మీటింగ్ ఏర్పాటు చేసారు ఇట్టి మీటింగులో జంగిలి



శ్రీనివాసరావు పటేల్ పాల్గొని సభ్యత్వ నమోదును ప్రారంభించారు.రాష్ట్రము లో వున్న మున్నూరుకాపులు అందరు సభ్యత్వం తీసుకోవాలని తెలిపారు ఇట్టి కార్యక్రమం లో పుప్పాల దీపక్ పటేల్ బోట్ల శ్రీనివాస్ పటేల్ చాతారాజు భాస్కర్ పటేల్ బోట్ల గణేష్ పటేల్ పత్యం ప్రభాకర్ పటేల్ రవిపటేల్ దేవ గణేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో బారి చేరికలు

### టిపిసిసి ఉపాధ్యక్షులు అనుమాన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి సెప్టెంబర్ 05( ప్రజా జ్యోతి ):** మండలంలోని మంచుపుల గ్రామంలోని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై, శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. వారిని కాంగ్రెస్ కండోలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు సాగాలనే లక్ష్యంగా పార్టీ అభివృద్ధి సాగుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలుబి మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం 10లక్షల ఆరోగ్యశ్రీబి 200 యూనిట్స్ ఉచిత విద్యుత్ రైతు భరోసా రైతు రుణమాపి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డు ఉచిత సన్న బియ్యం పథకలను ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, ప్రతి కార్యకర్తలు కంటికి రెప్పల కాపాడుకుంటానని తెలిపారు. టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన అడిదల సోమి రెడ్డి, కల్పగిరి యాకయ్య, కాకర్ల మహేష్ కాకర్ల సైదులు,పాలడుగు ప్రశాంత్,జోగు శ్రీను, వక్కల వెంకన్న,మోటే గణేష్, వక్కల మల్లేష్,దాసరి యాకయ్య, దాసరి



అశోక్,వరికుప్పల రవి, వరికుప్పల యాదగిరి,దాసరి సతీష్,బుడిగే మల్లయ్య చేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, రాపాక సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు గిరగాలి కుమారస్వామి, మంచుప్పల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

### గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డిజె సౌండ్ సిస్టం బహుకరించిన

# రిటైర్డ్ (హెచ్ఎం ఎంఈఓ) కుటుంబ సభ్యులు

### సహాయం లో శ్రీమంతుడు సినిమాను తలపిస్తున్న కుటుంబం

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్05:** చాతరాజు పల్లి గ్రామంలో గణపతి నవరాత్రుల సందర్భంగా గ్రామానికి చెందిన చాతరాజు సక్కుబాయి భర్త (క్రీ శే) రాజయ్య( రిటైర్డ్ హెచ్ఎం ఎంఈఓ ) చాతరాజ్ పల్లి లో పుట్టి పెరిగిన ఎక్కడో స్థిరపడ్డ ఊరిమీద ప్రేమతో వారి కుటుంబ సభ్యులు పెద్ద కూతురు అల్లుడు కనుకుంట్ల శ్రీదేవి కోటేశ్వరరావు కుమారుడు సాయి కృష్ణ కుమార్తె కృతి వారి తాత,నానమ్మ గారి పేరు మీద సౌండ్ సిస్టం డీజే 50 వేల రూపాయల విలువ గలది చాతారాజు పల్లి గ్రామానికి బహుకరించారు. ఇదే కాకుండా చాతారాజు సక్కుబాయి రాజయ్య వారి కుమారులు గ్రామంలో ఎలాంటి దేవాలయాలు నిర్మించిన ఊరిలో ఎలాంటి సహాయాలకైనా ముందుండే కుటుంబం చాతరాజు సక్కుబాయి రాజయ్య కుమారులు చాతరాజు అనిల్ హరిత దంపతులు చాతరాజు సునిల్ రాధికా దంపతులు ఊరి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు వారి తాత నానమ్మ గారు( క్రీ శే )చాతారాజు రంగయ్య,రాధమ్మ పేరుమీద బస్టాండ్ నిర్మించారు గ్రామం లో దేవాలయాలు నిర్మించారు సేవా కార్యక్రమాలు చేశారు.ఆర్థికంగా సహాయం చేసారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి పుట్టి పెరిగిన ఉరి కోసం ఊరిలో లేకున్నా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న చాతరాజు సక్కుబాయి రాజయ్య కుటుంబంన్ని విగ్నేశ్వరుడు చల్లగా చూడాలని గ్రామ ప్రజలు



ప్రత్యేక పూజలు చేశారు గ్రామంలో వీరి కుటుంబాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోని వేరే దగ్గర స్థిరపడ్డ కుటుంబలు పుట్టి పెరిగిన ఊరిమీద ప్రేమతో గ్రామా అభివృద్ధికి సహాయం చేయాలని ఊరి ప్రజలు కోరుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాతరాజు స్వప్న శ్రీధర్ రావు మాజీ ఉపసర్పంచ్ మహ్మద్ రుఖియా అస్లాం పాష మాట్లాడుతు చాతారాజు సక్కుబాయి రాజయ్య కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు విగ్రహ దాత కొలిపాక రాజు శృతి నాయకులు గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా ముస్లిం కుటుంబమైన మమ్మద్ రుకియా అస్లాం పాషా దంపతులు గ్రామంలో ఎలాంటి హిందువుల పండుగలోనైనా చురుకుగా పాల్గొని కుల మతాలు బేధం లేకుండా పాల్గొంటారు కావున గ్రామప్రజలు మమ్మద్ రుకియా అస్లాం పాష దంపతులను అభినందించారు.

# గంగమ్మ ఒడిలోకి బయలుదేరిన గణనాథులు

**శాయంపేట సెప్టెంబరు 5 ప్రజా జ్యోతి:** మండలంలోని 24 గ్రామాలలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహించకున్నారు.శుక్రవారం గణపతులను ప్రజలు భక్తి శ్రద్ధతో ఆటపాటలతో కోలాటాలతో గంగమ్మ



ఒడిలోకి చేరవేస్తున్నారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామాలలో గణపతి నిమజ్జన ప్రాంతాల వద్ద పోలీసులు భారీ బందోబస్తుతో కట్టుదిట్టం చేశారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

### గణపురం మండల బిజెపి పార్టీ

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్05:** గణపురం మండలకేంద్రంలో బిజెపి



మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేసారు అనంతరం కార్యక్రమం ఉద్దేశించి మండల అధ్యక్షులు నవీన్ రావు మాట్లాడుతూ జీఎస్టీ పన్నురెట్లను భారీగా తగ్గించడం స్వతంత్ర భారతంలో వచ్చిన విప్లవాత్మక పన్ను సంస్కరణలు నిత్యవసరాలు ఆహార పదార్థాలపై పన్ను 18శాతం నుంచి 5శాతం తగ్గింపు వ్యవసాయంత్రాలు స్ప్రే పార్ట్స్ ఎరువులపై 18శాతం నుంచి 5శాతంకి తగ్గింపు ఆరోగ్య భీమా జీవిత బీమా ప్రీమియంపై పన్ను 18శాతం నుండి 0శాతం కి తగ్గింపు దేశ ప్రజలకు దసరా దీపావళి కానుకగా సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి తీసుకొస్తున్నందుకు ప్రధాని మోడీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కి కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యాక్రమం లో మండల సీనియర్ నాయకులు సోమా దామోదర్ బీజేవైఎం కళాశాల ల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ మండల ప్రధాన కార్యదర్శి చెలుమల్ల ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు మాదాసు మొగిలి నాయకులు బిల్ల దేవేందర్ మండల రాజు అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో గణప సముద్రం వద్ద ఫ్లోట్ ఏర్పాటు



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్05:** గణప సముద్రం సరసు వద్ద గణపతుల నిమజ్జనోత్సవానికి ఇరిగేషన్ శాఖ భూపాలపల్లి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ప్రత్యేక చొరవతోరూ 35 వేలతో ఫ్లోట్ వెదురు బొంగులు ఇనుప డ్రమ్ములతో మొదటిసారి ఏర్పాటు చేశారు. చెరువు లోతు తక్కువగా ఉండడంతో విగ్రహాలను లోపలికి తీసుకెళ్లడం కష్టంగా మారడంతో వరంగల్ నుండి ప్రత్యేకంగా ఫ్లోట్ ను తయారు చేసే సిబ్బందిని రప్పించి సరస్సు వద్ద ప్రత్యేకంగా తయారు చేయించారు. ఐబి డిఈఈ వరుణ్, ఏఈ శ్రీనివాసుల ఆధ్వర్యంలో సిబ్బంది ఫ్లోట్ న్ తయారు చేయించారు. దీంతో భారీ విగ్రహాలు కూడా క్రేన్ సాయంతో ఫ్లోట్ పై పెట్టి సరస్సు లోపల నిమజ్జనం చేశారు.

# నిమజ్జనోత్సవం వద్ద సింగరేణి రెస్క్యూ టీం, సెక్యూరిటీ బృందం సేవలు

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్05:** గణపతి నిమజ్జనోత్సవం సందర్భంగా గణపసముద్రం సరస్సు వద్ద సింగరేణి రెస్క్యూ టీం, సెక్యూరిటీ బృందాలు శుక్రవారం ప్రత్యేక సేవలందించాయి. ప్రతి సంవత్సరం 8 మందితో కూడిన రెస్క్యూ టిమ్ బృందాలు సరస్సు వద్ద భక్తులకు ఎలాంటి



ఇబ్బందులు లేకుండా విగ్రహాలను నిమజ్జనం చేస్తారు. భారీ సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనానికి వస్తుండడంతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రెస్క్యూ టిమ్ బృందం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్లోట్ పై సరస్సులోకి తీసుకెళ్లి నిమజ్జనం చేస్తున్నారు.

# గణప సముద్రం వద్ద శాశ్వత విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**ట్రాన్స్ఫార్మర్ ను బిగించిన ట్రాన్స్ కో అధికారులు**

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్05:**
గణపురం మండల కేంద్రంలోని గణప సముద్రం సరస్సు నిమజ్జనోత్సవ స్థలం వద్ద ట్రాన్స్ కో ఆధ్వర్యంలో శాశ్వతంగా విద్యుత్ స్తంభాలను ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం బురకాయల గూడెం గ్రామం బతుకమ్మ వేడుకలకు గణపతి నిమజ్జోత్సవానికి గ్రామం నుండి తాత్కాలికంగా విద్యుత్తులైట్లను ఏర్పాటు చేసే వారు దీంతో నేలపై నుండి విద్యుత్ వైర్లు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని భావించిన ట్రాన్స్ కో ఎస్ సి మల్హార్ నాయక్, డి ఈ పాపిరెడ్డి ఆదేశాలతో గణపురం ట్రాన్స్ కో ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు విద్యుత్ శాఖ సిబ్బంది శ్రమించి 8 విద్యుత్ స్తంభాలను నూతనంగా ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. నిమజ్జనోత్సవంతో పాటు



బతుకమ్మ వేడుకలకు కూడా విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకం లేకుండా ఉంటుందని ఏఈ వెంకటరమణ తెలిపారు.

# నవరాత్రుల పూజలు అందుకొని ఘనంగా నిమజ్జనానికి బయలుదేరిన గణనాథులు

**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి సెప్టెంబర్ 5:**
కొత్తపల్లి గోరి మండలంలోనీ గ్రామాలలో ఊరూరా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగింపుకు చేరాయి. ఈరోజు భక్తుల కోలహాల మధ్య,మహిళల కోలాటాల మధ్య గణనాథుడిని ఘనంగా నిమజ్జనానికి తీసుకెళ్తున్నారు. నవరాత్రులు పూజలు పొందిన గణనాథుడు అంగరంగ వైభవంగా భక్తుల కోలహాల మధ్య గంగమ్మ ఒడి కి బయలుదేరారు. గ్రామాలలో చిన్న పెద్ద అంతా కలిసి కులమత బేధాలు లేకుండా గణేశుని శోభ





యాత్రలో పాల్గొంటు భక్తి గీతాలు ఆలపిస్తూ నృత్యాలు చేస్తూ గణనాథుని కి కడసారి వీడ్కోలు పలుకుతూ ఆనందోత్సాహాల మధ్య గంగమ్మ ఒడి కి చేర్చారు.

# అధ్వానంగా తయారైన ప్రధానమార్గం

**- 100 కోట్ల కేటాయించి నిర్మాణ పనులు చేపట్టాలి - సిపిఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రకు సిద్ధం**

**- జయప్రదం చేయాలని పార్టీల నాయకులకు,ప్రజలకు పిలుపు**

**వెంకటాపురం సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం ప్రజలు వెంకటాపురం నుండి భద్రాచలం వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఉంది.రహదారిపై భారీ గోతులు ఏర్పడి ఇసుక లారీలు తప్ప ఇతర ఏ వాహనాలు తిరగలేని విధంగా పూర్తిగా ఛిద్రమై దరిద్రంగా తయారైంది.ఏకన్నగూడెం నుంచి వెంకటాపురం వరకు రూ.100 కోట్లు కేటాయించి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని సిపిఐ(ఎం)ఆధ్వర్యంలో పాదయాత్ర చేయనున్నట్లు,ఈ పాదయాత్రకు రాజకీయాలకు అతీతంగా పార్టీ నాయకులు,ప్రజలు పాల్గొని సహకరించాలని సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు కోరారు.శనివారం మండల కేంద్రంలోని యాకన్నగూడెం వద్ద నుండి ప్రారంభమయ్యే ఈ పాదయాత్రకు సిపిఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి,జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ హాజరవుతారన్నారు.యాకన్నగూడెంలో ప్రారంభమయ్యే పాదయాత్ర మధ్యాహ్ననికి సూరవేడు,సాయంత్రం ఆలుబాక కు చేరుకుంటుందని అన్నారు.ఆదివారం ఆలుబాక నుండి




ప్రారంభమై సాయంత్రం వెంకటాపురం మండల కేంద్రంలో ముగుస్తుందని,ఈ ముగింపు సభలో మాజీ ఎమ్మెల్యే సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతారని తెలిపారు.పాదయాత్రలో రాజకీయాలకతీతంగా రాజకీయ నాయకులు,ప్రజలు పాల్గొనాలని జయప్రదం చేయాలని కోరారు.

# వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :**
జనగామ జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ లో వినాయక మిత్ర బృందం ఆధ్వర్యంలో నెలకొల్పిన మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. నవరాత్రులు ప్రత్యేక పూజలు చేసి గణనాథుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. వినాయక నవరాత్రి చివరి రోజులో భాగంగా శుక్రవారం కాలనీలోని చిన్నారులు గణేష్ మండపం వద్ద, వివిధ వేషాధరణ వేసి అందరినీ అలరించారు. చిన్నారులు వేసిన వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. తొమ్మిది రోజులు స్వామివారికి వివిధ రకాల పూజలు, ప్రసాదాలు, నైవేద్యాలు సమర్పించారు. చిన్నలకు, పెద్దలకు ఆట పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి కమిటీ సభ్యులు బహుమతులు ప్రధానం చేశారు. స్వామి



వారి వద్ద ఉట్టి కార్యక్రమం నిర్వహించి గణనాథుడిని గంగమ్మ ఒడికి కాలనీవాసులు సాగనంపారు.

# త్రివేణి సంఘంలో గణపయ్య నిమజ్జనం.



**కాళేశ్వరం, సెప్టెంబర్ 5.ప్రజాజ్యోతిః**
పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన మహాగణపతికి ఆలయ ఈవో మహేష్, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి నవరాత్రులు నిత్య పూజలు, కుంకుమ అర్చనలు, దిపోత్సవం, తదితర పూజలు చేపట్టారు, శుక్రవారం మహా గణపతి నిమర్జనం సందర్భంగా ఆలయం నుండి పుష్కర ఘాట్ వద్దకు మేళతాళలతో, భజనలు చేస్తూ శోభయాత్ర చేపట్టారు,అనంతరం త్రివేణి సంగంలో మహా గణపతిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఈవో మహేష్, తో పాటు ఆలయ అర్చకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వైద్య శిబిరాలు

**- వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్న డాక్టర్ భాస్కర్**

**వెంకటాపురం,సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం



మండలంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గ్రామాలలో శుక్రవారం మాతా శిశువు సంరక్షణ వైద్యాధికారి భాస్కర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది,ఆశాకార్యకర్తల సమన్వయంతో ఇంటింటి సర్వే డ్రైడే,డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు.మురికి కాలువల్లో టిమోపాస్ చల్లారు.అనంతరం ఆలుబాక,రామచంద్రాపురం,సబ్ సెంటర్లలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది.జ్వర పీడితులను గుర్తించి ఆర్డిటి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు.జ్వరం,దగ్గు,జలుబు ఉన్న రోగులను గుర్తించి మందులు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ..వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.వేడి ఆహారం తినాలని,కాచి చల్లార్చిన నీటిని తాగాలని తెలిపారు. శిబిరంలో 9 మంది బాలింతలను పరీక్షించారు.మధుమేహం ఉన్న రోగులకు నెలవారి మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి హెచ్ఈఓ,హెల్త్ అసిస్టెంట్ రాజేష్,ఏఎన్ఎం ధనలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఘనంగా గణపయ్య నిమజ్జనం

**టేకుమట్ల సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి న్యూస్ః** గణపతి నవరాత్రుల



సందర్భంగా ప్రతి గ్రామంలో ఆలయాలలో,వాడ వీధుల్లో గణనాథుడు తొమ్మిది రోజులు వేద పండితుల మధ్య నిత్య పూజలు కుంకుమ, అర్చనలు, దీపోత్సవం,పండ్లు,ఫలహారాలు, కుడుములు,శనిగలు, నైవేద్యాలుతీర్థప్రసాదాలు సమర్పించి పూజలు అందుకొని సాయంత్ర వేళల్లో భక్తిశ్రద్ధలతో భజన సంకీర్తన కార్యక్రమాలతో విశేష పూజలు అందుకొని శుక్రవారం రోజున ఆలయ కమిటీ సభ్యులు భజన భక్తులతో మేళ తాళాలతో కోలాటాలతో భజన సంకీర్తనలతో వాడ వీధులలో శోభ యాత్ర చేపట్టారు. ప్రతిఒక్కరుఇంటినుండి మంగళహారతులతో వచ్చి కొబ్బరికాయలు కొట్టి కానుకలు సమర్పించుకొని ఆయురారోగ్యలతో అష్ట ఐశ్వర్యాలతో పిల్ల పాపలను చల్లంగా చూడాలని ఆ విఘ్నేశ్వరుని ఆశీర్వాదాలు ఎల్లవేళలా మాపై ఉండాలని కోరుకున్నారు. ఊరేగింపు అనంతరం చెరువులలో,వాగుల్లో గణపతి పప్పు మోరియా.... గణపతి పప్పు మోరియా అంటు గంగమ్మ ఒడిలోకి గణనాథుడిని సాగనంపారు. గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై దాసరి సుధాకర్ పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## కాళేశ్వరంలో ఘనంగా మహాగణపతి నిమజ్జనం


**కాళేశ్వరం, సెప్టెంబర్ 5,ప్రజాజ్యోతి:**



పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని అంతర్ రాష్ట్ర వంతెన గోదావరి వద్ద మహాగణపత్ర నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లాలోని భూపాల్ పల్లి, కాటారం. మహా ముత్తారం. మండలాల తో పాటు వివిధ ప్రాంతాల నుండి కాళేశ్వరం లోని గోదావరి నదిలో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయడానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా నిమజ్జనం ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం ప్రతిష్టంగా చేపట్టింది. కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వెళ్లి రావయ్యా వినాయక





**పరకాల, సెప్టెంబర్ 05, (ప్రజా జ్యోతి):**పరకాల పట్టణంలో తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగిన వినాయక నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నాడు గణపయ్య నిమజ్జనంతో ముగిశాయి. పట్టణ ప్రజలు ఎంతో ఉత్సాహం, భక్తి శ్రద్ధలతో నవరాత్రులలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహించి, చివరి రోజు శోభాయాత్రగా గణపయ్యను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కె. నారాయణ, ఏసీపీ సతీష్ బాబు, తహసిల్దార్ విజయలక్ష్మి, సీఐ క్రాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్ సుష్మ, ఎంపీడీఓ ఆంజనేయులు, కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పర్యవేక్షణ నిర్వహించారు. అధికారుల కృషితో పరకాలలో నిమజ్జనోత్సవాలు శాంతియుతంగా, భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా సాగాయి.

## కొత్తకొండ గ్రామంలో వైద్య పరీక్షలు డాక్టర్ మౌనిక

**భీమదేవరపల్లి: సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):** డెంగ్యూ ప్రబులుతున్న దృష్ట్యా కొత్తకొండ గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. కొత్తకొండ గ్రామంలో ప్రభుత్వ వైద్యులు ఆరోగ్య శిబిరం శుక్రవారం %బష్ట్ర% ఇటీవల కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలిస్తున్న నేపథ్యంలో డాక్టర్ మౌనిక రెడ్డి ఆధ్వర్యంలో వైద్య బృందం కొత్తకొండ గ్రామంలోని ప్రజలకి డెంగ్యూ ,మలేరియా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక రెడ్డి మాట్లాడుతూ సుమారుగా100 కి పైగా వైద్యపరీక్షలు నిర్వహించామని ఎలాంటి విష జ్వరాలు సంభవించలేదని పరీక్షలు చేసుకున్న వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఇంటిదగ్గరలో నీటిని నిల్వ ఉంచకూడదని వీటి వల్ల దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనారోగ్యంగా ఉంటే మా ఆస్పత్రికి రావాలని గ్రామంలో ఉన్న ఆశ వర్కర్లను ద్వారా మందులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రాజయ్య, రత్న భారతి, రాజు, ఏఎన్ఎం సత్యవేద ఆశా కార్యకర్తలు వసంత ,శోభారాణి, సంగీత తదితరులు పాల్గొన్నారు.



# టీఎస్ఈఏఈఏ అసోసియేషన్ ఎన్నికలు

### కేటీపిపి నుండి ముగ్గురి ఎన్నిక



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్05:** టీఎస్ఈఏఈఏ టీజీ స్టేట్ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఎన్నికలు 2025-27 సంవత్సరానికి గాను నిర్వహించిన ఎన్నికల్లో కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కెటిపిపి నుండి ముగ్గురు ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గం ఎన్నికకు జరిగిన జనరల్ ఎలక్షన్స్ లో కెటిపిపి నుండి టెక్నికల్ సెక్రటరీగా హెచ్.రంజిత్ రెడ్డి , టిజి జెన్ కో వైస్ ప్రెసిడెంట్ రత్న కిరణ్ జోనల్ సెక్రెటరీ(కెటిపిపి) గా అవినాష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు నూతనంగా ఎన్నికైన వారిని అభినందించారు.

## పిఆర్ టియు తెలంగాణ ములుగు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కొయ్యడ సురేందర్, పోరిక రామన్న నాయక్,**

**- మహిళా జిల్లా అధ్యక్షురాలుగా బానోత్ రాజేశ్వరి ఏకగ్రీవ ఎన్నిక**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో శుక్రవారం పిఆర్ టియు తెలంగాణ ములుగు జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి పిఆర్ టియు తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రౌతు రాజు ఎన్నికల అధికారిగా పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.పి ఆర్ టి యు ములుగు జిల్లా అధ్యక్షుడిగా కొయ్యడ సురేందర్,ప్రధాన కార్యదర్శి గా పోరిక రామన్న నాయక్, మహిళా జిల్లా అధ్యక్షురాలుగా బానోత్ రాజేశ్వరిలను ప్రకటించారు.ఈ సందర్భంగా రౌతు రాజు మాట్లాడుతూ..నూతన కార్యవర్గం క్షేత్రస్థాయిలో పనిచేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు.అధ్యక్షుడు కొయ్యడ సురేందర్ మాట్లాడుతూ..వ్యవస్థాపక అద్యక్షుడు గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి నాయకత్వంలో సంఘం ప్రతి జిల్లాలో బలపడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.నూతనంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పోరిక రామన్న నాయక్ మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేసే క్రమంలో ప్రతి మండలంలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తూ ఎక్కువ మంది ఉపాధ్యాయులను సంఘ కార్యకలాపాల్లో పాల్గొనే విధంగా కార్యా చరణను ఏర్పాటుచేస్తామని అన్నారు.అనంతరం ములుగు జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గంలోకి రాష్ట్ర సహా అధ్యక్షుడిగా ఎన్నికైన పర్వతాల సతీష్ కుమార్ ను అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఇర్సవడ్ల కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా సారంగపాణి, జిల్లా ఉపాధ్యక్షుడిగా దయ రాజు రమేష్,మహిళా జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా సుజాత,మహిళా జిల్లా ఉపాధ్యక్షులుగా చందన, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భారతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గం ఎన్నిక అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పిఆర్ టియు తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రజిత,వెంకటలక్ష్మి, భారతి,చందన,సుజాత,రమణమ్మ, సారంగపాణి,రాకేష్,సతీష్ కుమార్,రాజేశ్వరి,రమేష్ లను జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా పిఆర్ టియు తెలంగాణ అవార్డులు అందజేయడం జరిగింది.

## హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం : ప్రశంసించిన డిసిపి




**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి) :** జనగామ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మిలాద్ ఉన్ నబీ సాస్ జయంతి సందర్భంగా హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా జనగామ డిసిపి రాజ మహేంద్ర నాయక్ పాల్గొన్నారు. రక్త దాన శిబిరంలో సుమారు 50 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్త దాన చేశారు. వారికి సర్టిఫికెట్స్ అందచేసిన డిసిపి ఈ నేపథ్యంలో సీఏపిఎస్ఎస్ జాతీయ సలహాదారులు దళితరత్న మల్లీగారి రాజు 96వ సారీ రక్తదానం చేసి మానవత్వానికి ప్రతికగా తన ఖ్యాతిని చాటించుకున్నారు. ఈ సందర్భంగా జనగామ డిసిపి వారిని అభినం దించి రాబోయే తరానికి మార్గదర్శకంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ సేవ గుర్తింపు పొందుతుందని వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మచ్చ కుమార్, యాకూబ్ పాషా, అజర్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో డిసిపి

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05 ( ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ గణేష్ మండపం వద్ద శుక్రవారం వైభవంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా జనగామ జిల్లా డిసిపి రాజమహేంద్ర నాయక్ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజికౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, కిరణ్, రమేష్ ప్రభాకర్, వినయ్, రాజు, పవన్, శ్రీకాంత్, చారి, రమణ, నిఖిల్ బాల ఆదిత్య, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుడు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిమజ్జనం

పాలకుర్తి సెప్టెంబర్ 05/ ప్రజా జ్యోతి / మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో



కొలువుదీరిన మట్టి వినాయకుడు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి బొజ్జ వినాయకుడికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి. శుక్రవారం నిమజ్జనం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏటా గణనాథుని ఆశీస్సులతోనే మన ప్రాంతానికి శ్రేయస్సు చేకూరుతుంది. ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని కోరుకుంటున్నారు. సామరస్యంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నవరాత్రి ఉత్సవాలను ముగించడం ఆనందదాయకంగా ఉందన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల మధ్య ఐకమత్యాన్ని పెంపొందించే శుభ సందర్భాలు. నేటి యువతలో భక్తి, సాంప్రదాయ విలువలను పెంపొందించడంలో వేడుకలు ముఖ్య పాత్ర పోషిస్తాయి అని అన్నారు. గణపతిని ఘనమైన ఊరేగింపుగా కార్యకర్తలు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున డప్పులు, భక్తిగీతాలు, సాంప్రదాయ నృత్యాలతో ఊరేగింపు ఉత్సాహభరితంగా సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల స్థాయి నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళా నాయకులు, భక్తులు పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

## రేగొండ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోకు పాలాభిషేకం



ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 5:
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తూర్పాటి మల్లేష్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంద్యాల రాజు పాల్గొని, మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు పేద ప్రజలకు సుపరిపాలన అందిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి భారతదేశమును బలమైన ఆర్థిక వ్యవస్థగా రూపొందిస్తున్నాడని అందులో భాగంగానే జీఎస్టీ స్లాబ్లను తగ్గిస్తూ ప్రతి పేద కుటుంబంకు లబ్ధి చేకూర్చేలా గృహ అవసరాలకు నిత్యవసర వస్తువులకు ఎలక్ట్రానిక్ వస్తువులకు జీఎస్టీ పన్ను రాయితీని తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమైన విషయమని పేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మోడీ ప్రభుత్వాన్ని,మోడీ ని వ్యక్తిగతంగా విమర్శించే ప్రతిపక్ష నాయకులు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని మోడీ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వంలో ప్రజలే అధిపతులుగా ఉంటారని ఇలాంటి విషయాలు తెలుసుకోలేని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఇప్పటికైనా వారి వక్రబుద్ధిని మార్చుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో రాబోవు స్థానిక ఎన్నికలలో ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తుందని ప్రజలందరూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల ద్వారా బుద్ధి చెబుతారని ముఖ్యముగా పేద ప్రజలు కాయ కష్టం చేసి వారి భవిష్యత్తు తరాలకు ఆర్థికంగా ఉపయోగపడడానికి ఇన్సూరెన్స్ లు కట్టుకుంటారని వాటి పైన కూడా జీఎస్టీ పనులు లేకుండా చేయడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మెతుకుపల్లి బుచ్చిరెడ్డి,మండల ఉపాధ్యక్షులు ఎర్రబాటి శివకృష్ణ,ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు కురాకుల మల్లయ్య,బూత్ అధ్యక్షులు అంబటి రాజకుమార్,చల్ల విక్రమ్,మండల రఘు,చక్రపాణి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మేఘన ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ

### ఎలుకతుర్తి సీఐ ప్రత్యేక పూజలు



భీమదేవరపల్లి సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):
మండలంలోని ముస్తాపూర్ గ్రామంలోమేఘన ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సుహాసిని భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. గణపతి నిమర్జనం లో భాగంగా శుక్రవారం వంగర గ్రామానికి చెందిన సుహాసిని మేఘన ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. అదేవిధంగా ఎలుకతుర్తి సీఐ పులి రమేష్ ,ముల్కనూర్ ఎస్సై రాజులు ముల్కనూరుల లోని వినాయకుల వద్దప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబు గ్రామ భక్తులు, ముల్కనూర్ గ్రామానికి చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో గణేష్ నిమజ్జనం ప్రశాంతం: ఈవో సదానందం సేవలకు అభినందనలు



నెక్కొండ సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):
నెక్కొండ పట్టణంలో ఇటీవల ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా, విజయవంతంగా జరిగాయి. దీని వెనుక ప్రధాన కృషి చేసిన ఈవో సదానందంను పట్టణ ప్రజలు మరియు నిర్వాహకులు ప్రశంసించారు. ఉత్సవాల నిర్వహణలో ఆయన చూపిన చొరవ, సమన్వయం వల్ల ఎలాంటి ఆటంకాలు లేకుండా పండుగ వాతావరణం ప్రశాంతంగా సాగింది. గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం, పరిశుభ్రతను పర్యవేక్షించడం వంటి వాటిల్లో సదానందం నిర్వాహకులకు పూర్తి సహకారం అందించారు. ముఖ్యంగా, నిమజ్జన కార్యక్రమం కోసం చెరువు వద్ద ఆయన చేసిన ఏర్పాట్లు ప్రజలను ఆకట్టుకున్నాయి. లైటింగ్ ఏర్పాటు, రోడ్ల మరమ్మతులు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం వంటి చర్యలు భక్తులకు ఎంతో సౌకర్యాన్ని కల్పించాయి. సౌకర్యాలను కల్పించి, నిమజ్జనం సులభంగా జరిగేలా చూసిన సదానందం సేవలను నెక్కొండ ప్రజలు మరియు గణేష్ మండపాల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన సేవలు పట్టణానికి ఆదర్శప్రాయమని ప్రజలు పేర్కొన్నారు. అనంతరం సహకరించిన గ్రామపంచాయతీ సిబ్బందిని ఆయన అభినందించారు.

## రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

### -ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటాలు-ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి




నర్సంపేట/ప్రజాజ్యోతి:
రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ప్రజా సమస్యలను ఇచ్చిన హామీలను విస్మరిస్తూ ప్రతిపక్షంలో ఉన్న పార్టీల ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆర్టికల్ 130కి సవరణ తీసుకువచ్చారని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలతో సతమతమవుతున్న ప్రజలకు అండగా క్షేత్రస్థాయిలో ఉద్యమాల నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ ఎండి రాజా సాహెబ్ అధ్యక్షతన స్థానిక వరంగల్ లోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన 18 సంవత్సరాల నిండిన భారత పౌరుల ఓటు హక్కును కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉన్న ఓటర్లను మాత్రమే లిస్టుల్లో ఉంచి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను తొలగించి అడ్డదారిన తమ అధికార ప్రాబల్యాన్ని నియంతృత్వాన్ని కాపాడుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఈ క్రమంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ సైతం తమకు అనుకూలంగా మార్చుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారని అందుకు ప్రత్యక్ష ఉదాహరణ బీహార్లో 65 లక్షల ఓట్ల తొలగింపు అని ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత రాజ్యాంగాన్ని మార్చి వేసే విధంగా చట్ట సవరణలకు పాల్పడుతూ ప్రతిపక్ష పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని అందులో భాగంగానే రాజ్యాంగంలోని 130 ఆర్టికల్ సవరణకు పూనుకున్నారని మోడీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలని చూస్తే అంతే స్థాయిలో ఉవ్వెత్తున ఉద్యమాలు లేస్తాయని హెచ్చరించారు. రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల కనుగుణంగా మద్దతు ధర నిర్ణయిస్తామని 2014లో హామీ ఇచ్చి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మద్దతు ధర చట్టం చేయకపోవడం అన్యాయమైతే మరోవైపు విదేశీ పత్తి దిగుమతులపై 11% సుంకాన్ని ఎత్తివేయడం పత్తి రైతులపై పిడుగులు వేసినట్లు అయిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు గత పది ఏళ్ల కాలంలో మూడంతలు పెరిగిన శ్రమజీవుల వేతనం మాత్రం పెరగటం లేదని కానీ పెట్టుబడిదారుల ఆస్తులు మాత్రం అనేక రెట్టింపులు పెరిగాయని మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో పేదల కోసం పనిచేస్తామని హామీ ఇచ్చి ఆచరణలో పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తూ దేశ సంపదను వారికే కట్టబెడుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో నియంతృత్వ మతోన్మాద మోడీ పాలనకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను నిర్మించాలని కోరారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను 420 హామీలను అమలు చేస్తామని ఆశ కల్పించి కేవలం కొన్ని హామీలను మాత్రమే అరకొర అమలు చేసి గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ అధికార పబ్బం గడుపుతున్నదని రాష్ట్ర ప్రజలు ఎంతో నిరాశతో ఉన్నారని ఇప్పటికైనా ప్రజల సమస్యలను విస్మరించకుండా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని అధిక వర్షాలతో నష్టపోయిన బాధిత ప్రజానీకాన్ని తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న నాగెల్లి కొమురయ్య వంగల రాధసుధ కుసుంబ బాబూరావు నగర కార్యదర్శి మలోతూ సాగర్ కనకం సంధ్య సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం కొత్తకొండ రాజమౌళి మాలోతు ప్రత్యూష ఐతం నాగేష్ ఎగ్గేని మల్లిఖార్జున్ మాలి ప్రభాకర్ బత్తిని కుమారస్వామి గనిపాక ఓదెలు అప్పణపురి నర్సయ్య దాసు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**-గణపతి కి ప్రత్యేక పూజలు**

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్05:**
గణపురం మండల కేంద్రంలోని శ్రీనారాయణ పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నవరాత్రుల పూజలు పూర్తయిన అనంతరం వినాయకుని నిమజ్జన కార్యక్రమాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి నిమజ్జనోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, ప్రిన్సిపాల్ పోతుగంటి శశిధర చారి, అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ స్వప్న చారి ఉపాధ్యాయుని



ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు.

**ఏర్పాట్లను పర్యవేక్షించిన తహసిల్దార్ ముప్పు కృష్ణ.**





**నల్లబెల్లి /సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)::**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో తొమ్మిది రోజుల పాటు వైభవంగా సాగిన గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. మండలంలోని 29 గ్రామ పంచాయతీల పరిధిలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహాలను శుక్రవారం నిమజ్జనం చేస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు భద్రతా చర్యలు, రవాణా సౌకర్యాలు, శుద్ధి పనులు వంటి అన్ని ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేశారు. ముఖ్యంగా రంగయ్య చెరువు, రుద్రగూడెం చెరువు, నల్లబెల్లి పెద్ద చెరువు లలో నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్థానిక తహసిల్దార్ ముప్పు కృష్ణ, ఇన్చార్జి గ్రామ కార్యదర్శి సిబ్బందితో కలిసి రంగయ్య చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జన కార్యక్రమం పూర్తి చేసుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేశాయి.గ్రామస్తులు అధిక సంఖ్యలో చెరువుల వద్దకు చేరుకుని గణపతికి ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనాన్ని ప్రారంభించారు. ఆనందోత్సాహాలతో నిండిన వాతావరణంలో 'గణపతి బప్పా మోరియా' నినాదాలు మార్మోగాయి. సాంప్రదాయం, ఆధ్యాత్మికత, సామూహిక ఐక్యతకు ప్రతీకగా మారినఈ ఉత్సవాల అనంతరం నిమజ్జనం శాంతియుతంగా జరుగుతోందని అధికారులు తెలిపారు.గణపతి నవరాత్రి ఉత్సవాలు సమగ్రంగా ముగియడంతో మండల ప్రజలు ఆనందంతో, భక్తి శ్రద్ధలతో గణపతిబప్పా కు వీడ్కోలు పలికారు.

## వినాయక మంటపం దగ్గర లడ్డు విజేత కౌలుపుల మధూజ

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 5( ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండల కేంద్రంలోని మిత్ర కాలనీ గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన లడ్డు లక్కీ డ్రాను శుక్రవారం స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ చేతుల మీదుగా నిర్వహించగా లడ్డును కౌలుపుల మధుజ దక్కించుకున్నారు. అదేవిధంగా విగ్నేశ్వరుని పట్టు పంచను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు దక్కించుకోగా మండపం వద్ద ఏర్పాటు చేసిన పుస్తకాలు,పెన్నులు తదితర వస్తువులను కూడా డ్రాలో వేయగా సోమ వెంకటరమణ, సునావత్ అంజయ్యలు మరికొందరు



గెలుచుకున్నారు.ఈ డ్రాలో మొత్తం 111 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై చేతుల మీదుగా లడ్డును విజేత కుటుంబ సభ్యులు కౌలుపుల రవి స్వరాజ్యంలకు మిత్ర కాలనీ సభ్యులు అందజేశారు. అలాగే గుండా వినయ్ వర్షిని,కొన్నే సతీష్ రమ, సూర సుధాకర్ కల్పన,సింగారం గణేష్ సంధ్య,తాటి రవి ప్రత్యూష,విగ్రహ దాత కరిమికొండ వెంకటేశ్వర్లు లక్ష్మి,తదితర కుటుంబ సభ్యులను ఎస్సై శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా ఎస్ఐని కూడా మండపం నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మిత్ర కాలనీవాసులు బెల్దే లచ్చన్న లలిత,మల్కాపురం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# బై బై బొజ్జగణపయ్య...

**- శోభాయమానంగా శోభ యాత్రలు - చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద అపశృతి**

**- అధికార యంత్రాంగం బెస్ట్**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 05, (ప్రజా జ్యోతి):**
చారిత్రాత్మక ఓరుగల్లు మహా నగరంలో అంగరంగ వైభవంగా శ్రీ గణనాధుల నిమజ్జనోత్సవాలు కొనసాగుతున్నాయి.నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించిన బొజ్జగణపయ్యలకు ఉత్సవ సమితిలు ఘనంగా వీడ్కోలు పలుకుతున్నారు.ఇక నగరంలో విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వర ప్రతిమలతో శోభాయమానంగా శోభ యాత్రలు కొనసాగుతున్నాయి. వరంగల్, హన్మకొండ, కాజీపేట నగరాల్లో కోలాహలంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు జోరుగా హుషారుగా కొనసాగుతున్నాయి. గణేశుడి శోభాయాత్రలతో ఓరుగల్లు మహానగరం ఆధ్యాత్మిక శోభతో కనువిందు చేస్తోంది. డప్పు చప్పులు, కోలాటలు, నృత్యాలతో ఓరుగల్లు హోరెత్తుతోంది. సాంప్రదాయ పద్ధతుల్లో గణనాధుల ప్రజలు మంగళ హారతులతో స్వాగతాలు పలికారు. నగరం మొత్తం బొజ్జ గణపయ్య ప్రతిమలను బై బై చెప్పేందుకు ప్రజలంతా దారంతా క్యూ కట్టి తమ భక్తిని చాటుకొన్నారు. ప్రశాంతంగా సజావుగా వినాయక నిమజ్జనం కార్యక్రమాలు కొనసాగేందుకు చేపట్టిన ముందస్తు చర్యలు సత్ఫలితాలిచ్చాయి. శోభయాత్రల ముందు నృత్యాలు, చిందులేస్తూ సందడిగా విఘ్న నాయకుడిని సాగనంపుతున్నారు. పోలీసులు ఏర్పాటు చేసిన భారీ పోలీస్ బందోబస్తుతో సాఫీగా నిమజ్జనం కొనసాగుతోంది. వాతావరణం సైతం చల్లబడి ఉండటంతో నిమజ్జనోత్సాహం ఆనందోత్సవాలతో కొనసాగుతోంది.గ్రేటర్ వరంగల్ పరిధిలో 22 చెరువుల్లో నిమజ్జనం కొనసాగుతోంది.22 చెరువుల వద్ద 32 క్రేన్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా బొజ్జగణపయ్యలను గంగమ్మ ఒడికి చేరుస్తున్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ,మత్స్య శాఖ, రెవెన్యూ,ఇరిగేషన్,పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో సక్సెస్ ఫుల్ గా వినాయక నిమజ్జనంను కొనసాగే విధంగా చూస్తున్నారు.22 చెరువులలో నిమజ్జనం కానున్న పది వేలకు పైగా పెద్ద,చిన్న విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరుకొంటున్నాయి.4 డిసిపిలు, ఇద్దరు అడిషనల్ డిసిపిలు, 15 మంది ఎసిపిలు,53 మంది సిఐలు,70 మంది ఎసైలు, 2100 మంది పోలీసు సిబ్బందితో
బందోబస్తు నిర్వహిస్తున్నారు. చిన్న వడ్డేపల్లి , హన్మకొండ సిద్ధేశ్వర గుండం,బంధం చెరువు తదితర చెరువుల వద్ద గజ ఈతగాళ్లను కూడా అందుబాటులో ఉంచారు. వరంగల్ నగరంలోని చిన్న వడ్డేపల్లి, ఉర్సు రంగసముద్రం, కట్ట మల్లన్న చెరువు,ఖిలా వరంగల్ అగర్తల, బెస్తాం చేరువులతో పాటు హన్మకొండలోని సిద్దేశ్వర గుండం, బంధం చెరువు,సోమిడి, కోట చెరువులలో నిమజ్జనాలు సాగుతున్నాయి. చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద నిమజ్జన సరళిని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్ పాయ్ తదితరులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

**చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద కాస్తా టెన్షన్.**
వరంగల్ నగరంలోని దేశాయి పేట వద్దగల చిన్న వడ్డె పల్లి చెరువు వద్ద శుక్రవారం లిఫ్టింగ్ మిషన్ మొరాయించడంతో కాస్త టెన్షన్ పడ్డారు.అధికారులు ఏర్పాటు చేసిన లిఫ్టింగ్ మిషన్ లో కలెక్టర్ సత్యశారద, మేయర్ గుండు సుధారాణి, కమీషనర్ చాహత్ బాజ్ పాయ్, సెంట్రల్ జోన్ డీసీపి షేక్ సలీమా,తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు చెరువులోకి వెళ్లి వచ్చే విధానాన్ని పరిశీలించే ప్రయత్నం చేశారు. ఆ తరుణంలో లిఫ్టింగ్ మిషన్ మొరాయించింది. ఒక్కసారిగా అందరూ భయాందోళనకు లోనయ్యారు.లిఫ్ట్ ఆపరేటర్ చేసిన ప్రయత్నాలు సఫలీకృతం కావడంతో ఊపిరి పీల్చుకున్నారు.ట్రయల్ రన్ లోనే మొరాయించిన మిషన్ తక్షణమే తొలగించి మరో లిఫ్టింగ్ మిషన్ ఏర్పాటు చేశారు.

**కమాండ్ కంట్రోల్ నుండి శోభాయాత్రను పరిశీలించిన సీపీ.**
విఘ్నాలు తొలగించే బొజ్జ గణపయ్య నిమజ్జనం,శోభ యాత్రల కొనసాగింపుపై వరంగల్ పోలీస్ బాస్ సన్ ప్రీత్ సింగ్ ప్రత్యేక దృష్టిని సారించారు. పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు మరేటువంటి అల్లర్లు,ఇంకెలాంటి అలజడులు ఉత్పన్నం కాకుండా పోలీస్ ఫోర్స్ ను అలర్ట్ చేయడానికై కొత్వాల్ స్వయంగా రంగంలోకి దిగారు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించడంతో పాటు పోలీస్ కమీషనరేట్లో ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు పోలీస్ ఆఫీసర్స్ ను అలర్ట్ చేస్తూ శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు చేపట్టారు. గణేష్ నిమజ్జనం, శోభయాత్రకు సంబంధించిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన ప్రాంతాలు,శోభాయాత్ర నిర్వహించే మార్గాలలో ప్రస్తుత స్థితిగతులపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతి సింగ్ శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షించారు. నిమజ్జనం, శోభయాత్ర నిర్వహణ తీరుతెన్నులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకై ఏర్పాటు చేసిన 583 సీసీ కెమెరాలకు సంబంధించిన దృశ్యాలను కమాండ్ కంట్రోల్ ద్వారా పోలీసులు తిలకిస్తున్నారని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. వినాయక నిమజ్జనం పూర్తి అయ్యే వరకు పోలీస్ ఫోర్స్ అలర్ట్ గా పని చేస్తుందన్నారు.

